Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com సోమవారం 24 ఫిబ్రవరి 2025 సంపుటి :2 సంచిక: 152 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

## రేవంత్ రెడ్డికి ఫోన్ చేసిన

# రాహుల్ గాంధీ

### ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ఆరా తీసిన రాహుల్ గాంధీ

సహాయక చర్యల గురించి రాహుల్ కు వివరించిన రేవంత్

దాదాపు 20 నిమిషాల పాటు మాట్లాడుకున్న నేతలు

తెలంగాణ వీణ



మిగతా 2 లో

### కాంగ్రెస్ అభయ హస్తం...

## మొండి హస్తంలా మారింది:

రోజుకో ప్రకటన తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని వ్యాఖ్యలు

14 నెలలకే ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్నారని వెల్లడి

తెలంగాణ సర్కారుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



తెలంగాణ వీణ

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ అభయ హస్తం... మొండి హస్తంలా మారిందని అన్నారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదని ఆరోపించారు. నిరుద్యోగులు, టీచర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకో ప్రకటన తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని కిషన్ రెడ్డి విమర్శించారు. "రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించే పరిస్థితి కనిపించడంలేదు. కేవలం 14 నెలల పాలనలోనే ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు దిగిపోతుందా అని తెలంగాణ ప్రజలంతా ఎదురుచూస్తున్నారు" అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.



## కేజ్రీవాల్ సమక్షంలో.. ఆప్‌లో చేరిన

### పంజాబీ నటి సోనియా మాన్

తెలంగాణ వీణ

పంజాబీ నటి సోనియా మాన్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో చేరింది. కీర్తి కిసాన్ యూనియన్ నేత బల్దేవ్ సింగ్ కుమార్తె అయిన ఆమె ఆదివారం ఆమ్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వం స్వీకరించింది.

మిగతా 2 లో

# ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా అతిషి..

### ఎంపిక చేసిన ఆప్



న్యూఢిల్లీ: తెలంగాణ వీణ

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకురాలు, మాజీ సీఎం అతిషి ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. ఆప్ శాసనసభా పక్ష సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా ఒక మహిళ ఎంపిక కావడం ఇదే తొలిసారి.

మిగతా 2 లో





# కోహ్లీ 100 నాటౌట్.... పాక్ పై భారత్ చిరస్మరణీయ విజయం

ఐసీసీ ఈవెంట్లలో పాక్ పై ఆధిపత్యాన్ని నిలుపుకున్న భారత్

ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లో ఘనవిజయం

6 వికెట్ల తేడాతో పాక్ ను ఓడించిన టీమిండియా

111 బంతుల్లో 100 పరుగులు చేసిన కోహ్లీ

రాణించిన శ్రేయాస్ అయ్యర్, శుభ్ మన్ గిల్

తెలంగాణ వీణ

ఐసీసీ మేజర్ ఈవెంట్లలో పాకిస్థాన్ పై తన ఆధిపత్యాన్ని భారత్ మరోసారి ఘనంగా చాటుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్-ఏలో నేడు జరిగిన లీగ్ మ్యాచ్ లో భారత్ చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్ కింగ్ విరాట్ కోహ్లీ (100 నాటౌట్) అద్భుత సెంచరీ సాధించిన వేళ... టీమిండియా 6 వికెట్ల తేడాతో పాక్ ను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీస్ బెర్తును దాదాపు ఖాయం చేసుకుంది.దుబాయ్ లో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పాక్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. టీమిండియా బౌలర్లు విజృంభించడంతో పాక్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం, 242 పరుగుల లక్ష్యఛేదనలో టీమిండియా సునాయాసంగా విజయాన్ని అందుకుంది. కేవలం 4 వికెట్లు కోల్పోయి 42.3 ఓవర్లలో 244 పరుగులు చేసింది. టీమిండియా ఇన్నింగ్స్ కు వెన్నెముకలా నిలిచిన కోహ్లీ 111 బంతుల్లో సరిగ్గా 100 పరుగులు చేశాడు. కోహ్లీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు ఉన్నాయి. విన్నింగ్ షాట్ ఫోర్ కొట్టిన కోహ్లీ అటు సెంచరీ పూర్తి చేసుకోవడమే కాకుండా, ఇటు జట్టుకు విజయాన్ని అందించాడు. కోహ్లీకిది వన్డేల్లో 51వ సెంచరీ కాగా, పాకిస్థాన్ పై నాలుగోది. అంతకుముందు, కెప్టెన్ రోహిత్ శర్మ 15 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ తో 20 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ 46, శ్రేయాస్ అయ్యర్ 56 పరుగులు చేశారు.

## ఓ పన్నీర్‌సెల్వంకు అన్నాడీఎంకేలో స్థానం లేదు:

### కే పళనిస్వామి

చెన్నై: తెలంగాణ వీణ



బహిష్కరించిన ఓ పన్నీర్‌సెల్వం (ఓపీఎస్)కు పార్టీలో ఎలాంటి స్థానం లేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కే పళనిస్వామి అన్నారు. పార్టీలోకి ఆయనను తిరిగి తీసుకునే అవకాశం లేదని తెలిపారు. ఓపీఎస్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై పళనిస్వామి స్పందించారు.

మిగతా 2 లో

## ఇస్రో పనితీరు గర్వకారణం..

### మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

తెలంగాణ వీణ

గతంతో పోలిస్తే ఇస్రో బృందంలో మహిళా శాస్త్రవేత్తల సంఖ్య పెరగడం అభినందనీయమని ప్రధాని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ మరింత ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కైలాష్‌ను మోదీ ప్రత్యేకంగా ప్రశంసించారు. గిరిజన భాషలను పరిరక్షించడంలో ఆయన సాయం చేశారంటూ కొనియాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి కొలామి భాషలో కైలాష్ పాటను కంపోజ్ చేశారని ప్రధాని మోదీ అన్నారు.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 100వ రాకెట్ ప్రయోగం పూర్తి చేయడం గర్వకారణంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అంతరిక్ష రంగం లో దేశం ఏటా పురోగతి సాధిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా ఇస్రోకు ప్రధాని అభినందనలు తెలియజేశారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన ప్రధాని.. ఇస్రో, ఏఐ రంగాలపై ప్రధానంగా చర్చించారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

తెలంగాణ వీణ

మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ కుటుంబానికి భరోసా కల్పించాలని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తెలిపారు. ఆదివారం యాకుత్‌పుర నియోజకవర్గం రెయిన్ బజార్ డివిజన్‌లోని ఇమిలిబన్ ప్రాంతంలో స్థానిక మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు.



మిగతా 2 లో

మొదటిపేజీ తరువాయి

# కోహ్లీ 100 నాటౌట్....

హార్దిక్ పాండ్యా 8 పరుగులకే వెనుదిరిగినా... అక్షర్ పటేల్ (3 నాటౌట్) తో కలిసి కోహ్లీ మిగతా పని పూర్తి చేశాడు. పాక్ బౌలర్లలో షహీన్ అఫ్రిది 2, అబ్రార్ అహ్మద్ 1, కుష్ దిల్ షా 1 వికెట్ తీశారు. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ దశలో టీమిండియాకు ఇది వరుసగా రెండో విజయం కాగా... పాకిస్థాన్ కు వరుసగా రెండో ఓటమి. ఈ ఓటమితో పాక్ సెమీస్ అవకాశాలు బాగా దెబ్బతిన్నాయి. గ్రూప్-ఏలో తాను ఆడిన రెండు మ్యాచ్ ల్లో విజయాలతో టీమిండియా టాప్ లో ఉంది. పాక్ అట్టడుగున ఉంది. రెండో స్థానంలో న్యూజిలాండ్, మూడో స్థానంలో బంగ్లాదేశ్ ఉన్నాయి. టీమిండియా తన చివరి లీగ్ మ్యాచ్ ను న్యూజిలాండ్ తో మార్చి 2న ఆడనుంది.

# ప్రపంచ రికార్డు సృష్టించిన విరాట్ కోహ్లీ..!

## సచిన్ రికార్డును అధిగమించిన పరుగుల యంత్రం..!

టీమిండియా ఆటగాడు విరాట్ కోహ్లీ వన్డేల్లో 14వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. వన్డేల్లో వేగంగా 14వేల పరుగులు చేసిన క్రికెటర్‌గా ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. కోహ్లీ 287 వన్డే ఇన్నింగ్స్‌లో 14వేలు పూర్తి చేసి.. టీమిండియా దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించాడు. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్తాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ చేసి.. ఈ మైలురాయిని అందుకున్నాడు. హారిస్ రవూఫ్ బోలింగ్‌లో ఫోర్ కొట్టిన విరాట్.. టీమిండియా మాజీ ప్లేయర్ సచిన్, శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కరను అధిగమించాడు. సచిన్ టెండూల్కర్ 350 వన్డేల్లో ఈ ఘనత సాధించాడు. విరాట్ 287 వన్డేల్లోనే ఈ ఘనతను అందుకున్నాడు. వన్డేల్లో 14వేల కంటే ఎక్కువ పరుగులు చేసిన మూడో ఆటగాడిగా విరాట్ నిలిచాడు. వన్డేల్లో అత్యధిక పరుగులు పరుగులు చేసిన ప్లేయర్ సచిన్ రికార్డులకెక్కాడు. 463 వన్డేల్లో 44.8 సగటుత 18,426 పరుగులు చేశాడు. ఇందులో 49 సెంచరీలు, 96 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కర 404 వన్డేల్లో 42 సగటుతో 18,048 పరుగులు చేశాడు. ఇందులో 25 సెంచరీలు, 93 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. విరాట్ కోహ్లీ మొత్తం 299 మ్యాచుల్లో 57.8 సగటుతో 14వేల పరుగులు చేశాడు. ఇందులో 50 సెంచరీలు, 73 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి-23తెలంగాణ వీణ**

చంద్రాపూర్ జిల్లా గుగ్గుస నక్కోడ జడ్.పి.హెచ్.ఎస్ తెలుగు ఉన్నత పాఠశాల పంతొమ్మిది వందల తొంబై రెండు రెండు వేల పద్దెనిమిది సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి చదువు నేర్పిన గురువులు హెడ్మాస్టర్ సాంబమూర్తి , ఉపాధ్యాయులు నీలకంఠం శంకర్, బషీర్, ఎల్లయ్య శంకరయ్య , సంజయ్, మధుసూదన్ రెడ్డి, కిషోర్,లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యార్థులు పూర్వ విద్యార్థులు ముప్పై మూడు సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందాన్ని పంచుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఎంతో సంతోషంతో డ్యాన్సులతో ఆటపాటలతో ఈ వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# ఎన్నికల్లో అమెరికా సాయంపై దుమారం

## భారత్‌లో ట్రంప్ ప్రకంపనలు

## దర్యాప్తు చేయడానికి సిద్ధమైన ఈడీ

## సహాయం నిజం కాదు: వాషింగ్టన్ పోస్ట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: తెలంగాణ వీణ**



భారత్‌కు 21 మిలియన్ డాలర్ల సహాయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర ఆరోపణలు దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు 21 మిలియన్ డాలర్ల (సుమారు రూ.182 కోట్లు) సహాయాన్ని భారత్‌కు అందించడం ద్వారా 2024 సాధారణ లోక్‌సభ ఎన్నికల్లో అమెరికా జోక్యం చేసుకుందని వస్తున్న ఆరోపణలపై వివిధ కేంద్ర సంస్థలతో దర్యాప్తు చేయించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. 'నీకది.. నాకిది' తరహాలో ఇదో కిక్‌బ్యాక్ పథకమని ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు.కాంగ్రెస్ వైపే అందరి చూపుమస్క్ ఆధ్వర్యంలోని డోజ్ శాఖ చేసిన ఆరోపణలతో అన్ని వేళ్లూ విపక్ష కాంగ్రెస్ వైపు తిరిగాయి. కేంద్రంలోని బీజేపీని గద్దె దించడానికి అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ ద్వారా రాహుల్ గాంధీయే ఆ సహాయాన్ని అందుకున్నారంటూ బీజేపీ నేతలు దాడికి దిగారు. బీజేపీ హయాంలోనే ఇది జరిగిందని ఆరోపణలు రావడంతో దర్యాప్తుకు కేంద్రం ఆదేశించిందిఎక్కడి నుంచి దర్యాప్తు చేయాలి?ఈ అంశంపై దర్యాప్తు ఎలా, ఎక్కడి నుంచి ప్రారంభించాలి అనే అంశాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పరిశీలిస్తున్నది. మనీ లాండరింగ్ కింద కేసు నమోదు చేద్దామంటే దీనికి సంబంధించి దేశంలో ఇంతవరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. అందుకే సీబీఐ, పోలీసు శాఖల సహాయం తీసుకోవాలని ఈడీ యోచిస్తున్నది.రాజకీయ దుమారం ఈ నిధుల అంశంపై భారత్‌లో రాజకీయ దుమారం చెలరేగింది. అమెరికా ఆరోపణలపై ఇప్పటికే భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా చర్య భారత్ ఎన్నికలలో జోక్యం చేసుకోవడమేనని ఆరోపించింది. దీనిపై దర్యాప్తు చేయాలని నిర్ణయించింది. ఇది రాజకీయ విమర్శలకు కూడా తావిచ్చింది. ఈ అంశం వెల్లడి వెనుక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హస్తం ఉందని బీజేపీ ఆరోపించింది. యూఎస్‌కు చెందిన ఫైనాన్సియర్ జార్జి సోరోస్‌తో కుమ్మక్కై ప్రధాని మోదీపై ద్వేషాన్ని సృష్టించడం ద్వారా భారత దేశ ప్రజాస్వామ్యం, సార్వభౌమాధికారాన్ని దెబ్బతీయడానికి కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నదని విమర్శించింది. భారత్‌లో డీప్ స్టేట్ ఆస్తులను నిలబెట్టుకోవడానికి ఈ నిధులను వినియోగించారని బీజేపీ ఆరోపించింది. ఈ వ్యవహారాన్ని తేల్చేందుకు సమగ్ర దర్యాప్తు అవసరమని బీజేపీ నేత ప్రదీప్ భండారి పేర్కొన్నారు.డోజ్‌ది తప్పుడు వాదన ఒక పక్క ట్రంప్ ఆరోపణలు భారత్‌లో తీవ్ర ప్రకంపనలు సృష్టించగా, అలాంటిదేమీ లేదని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. భారత్‌కు 21 మిలియన్ డాలర్ల సహాయం చేసినట్టు ట్రంప్ ఆరోపించారని, అయితే దానికి సంబంధించి ఎలాంటి రికార్డులు లేవని ఆ పత్రిక ఒక కథనంలో పేర్కొంది. అసలు భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచే పథకం కానీ, దానికి నిధుల సహాయం కానీ ఏమీ లేవని స్పష్టం చేసింది.దీనిపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా మాట్లాడుతూ బీజేపీని ఓడించడానికి రాహుల్ గాంధీ విదేశీ సహాయం కోరారని ఆ పార్టీ నేతలు చేసిన ఆరోపణలు అబద్ధమని తేలాయన్నారు. ఈ నిజం బయటకు వచ్చిన తర్వాత బీజేపీ నేతలు నీళ్లు నములుతున్నారని విమర్శించారు. వారు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా అతిషి..

మొదటిపేజీ తరువాయి

ఆదివారం ఆప్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. 22 మంది ఆప్ ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నారు. ప్రతిపక్ష నాయకురాలిగా అతిషి పేరును ఎమ్మెల్యే సంజీవ్ ఝా ప్రతిపాదించారు. ఢిల్లీ సీఎం రేఖ గుప్తాను ఎదుర్కోవడానికి బలమైన మహిళా నేతగా అతిషిని పేర్కొన్నారు. దీంతో ఆప్ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమెను ఎన్నుకున్నారు.కాగా, ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా తనను ఎన్నుకోవడం పట్ల అతిషి హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచినందుకు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, పార్టీ ఎమ్మెల్యేకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. 'బలమైన ప్రతిపక్షం ప్రజల గొంతును లేవనెత్తుతుంది. బీజేపీ ఇచ్చిన అన్ని వాగ్దానాలు నెరవేర్చేలా ఆప్ ప్రయత్నిస్తుంది' అని అన్నారు.మరోవైపు ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఎన్నికలు జరిగాయి. 48 స్థానాలను గెలుచుకున్న బీజేపీ దేశ రాజధానిలో తిరిగి అధికారంలోకి వచ్చింది. ఆప్ 22 సీట్లలో విజయం సాధించగా కాంగ్రెస్ ఒక్క స్థానంలో కూడా గెలువలేకపోయింది. సోమవారం నుంచి మూడు రోజులపాటు ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి.

# కేజ్రీవాల్ సమక్షంలో.. ఆప్‌లో చేరిన

మొదటిపేజీ తరువాయి

ఆప్ పంజాబ్ విభాగం ఈ విషయాన్ని ఎక్స్‌లో పేర్కొంది. 'కీర్తి కిసాన్ యూనియన్ నాయకుడు ఎస్ బల్దేవ్ సింగ్ కుమార్తె, పంజాబీ నటి సోనియా మాన్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఆప్‌లో చేరారు. ఆమ్ ఆద్మీ పార్టీ కుటుంబంలోకి ఆమెకు స్వాగతం' అని పోస్ట్ చేసింది.కాగా, పంజాబీతోపాటు, హిందీ, మరాఠీ, మలయాళం, తెలుగుతో సహా పలు భాషా చిత్రాల్లో సోనియా మాన్ నటించింది. ఆమె తొలి చిత్రం 'హైడ్ అండ్ సీక్'. 2014లో 'కహైన్ హై మేరా ప్యార్' సినిమాతో హిందీలో తెరంగ్రేటం చేసింది. 2020లో హ్యాపీ హార్డీ, హీర్ చిత్రాల్లో నటించింది.మరోవైపు 2018లో హత్యకు గురైన పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలాతో సహా ప్రసిద్ధ సింగర్స్‌తో కలిసి సోనియా మాన్ పని చేసింది. కిసాన్ యూనియన్ నేత అయిన ఆమె తండ్రి బల్దేవ్ సింగ్‌ను 1980లో ఖలిస్తానీ ఉగ్రవాదులు కాల్చి చంపారు.

# తెలంగాణలో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్..

## ఎందుకో తెలుసా..?

**తెలంగాణ వీణ**

మందు బాబులకు బ్యాడ్ న్యూస్. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు మద్యం దుకాణాలను మూసివేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు వైన్ షాపులు మూసి ఉండనున్నాయి. మద్యం దుకాణాలతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు కూడా బంద్ కానున్నాయి.వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ - నిజామాబాద్ -ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. మెదక్ - నిజామాబాద- ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి కూడా అదే రోజు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయనున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు




# కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచం:

మొదటిపేజీ తరువాయి

అమృత్ టెండర్లు మొదలు సివిల్ సప్లయిస్ స్కాం వరకు... కేంద్రం నిధులు పక్కదారి పట్టించినా కానీ బీజేపీ అతడ్ని కాపాడుతోందని ఆరోపించారు. సాక్ష్యాధారాలతో అనేక సార్లు కేంద్రానికి ఫిర్యాదు చేశామని, కేంద్రం మౌనంగానే ఉంటోందని కేటీఆర్ మండిపడ్డారు.కాళేశ్వరం ప్రమాదంపై ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం... మొన్నటి సుంకిశాల, నిన్నటి ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందనేది మిలియన్ డాలర్ వ్యవహారంలా మారిందని అన్నారు. సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినందునే... కేంద్రం ఆయనను కాపాడుతోందనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఓ పన్నీర్‌సెల్వంకు అన్నాడీఎంకేలో స్థానం లేదు:

మొదటిపేజీ తరువాయి

సోమవారం దివంగత సీఎం జయలలిత 77వ జయంతి. ఈ నేపథ్యంలో అన్నాడీఎంకే కార్యకర్తలకు ఆదివారం ఆయన లేఖ రాశారు. 'తోడేలు, గొర్రెలు కలిసి జీవించగలవా? కలుపు మొక్కలు, మొక్కలు పంటలో భాగం కాగలవా? విశ్వాసపాత్రుడు, ద్రోహి భుజం భుజం కలిపి నిలబడగలరా? మీ దృఢమైన సమాధానం నాకు వినిపిస్తోంది' అని అందులో పేర్కొన్నారు.కాగా, అన్నాడీఎంకేలోకి తిరిగి రావడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు మాజీ సీఎం పన్నీర్‌సెల్వం ఇటీవల తెలిపారు. అయితే పార్టీలో సర్వశక్తిమంతుడైన ప్రధాన కార్యదర్శి పదవిని కార్యకర్తలే ఎన్నుకోవాలని పట్టుబట్టారు. 'నేను, టీటీవీ దినకరన్, శశికళ (అన్నాడీఎంకే నుంచి బహిష్కృతులు) ఎలాంటి షరతులు లేకుండా అన్నాడీఎంకేతో ఏకం కావడానికి సిద్ధంగా ఉన్నాం. చర్చల ద్వారా సమస్యలను మేం పరిష్కరించుకోవచ్చు' అని అన్నారు. అన్నాడీఎంకే కార్మికుల హక్కుల పునరుద్ధరణ కమిటీకి పన్నీర్‌సెల్వం నాయకత్వం వహిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

# రేవంత్ రెడ్డికి ఫోన్ చేసిన రాహుల్ గాంధీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేశారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో చోటు చేసుకున్న ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కూలీలు ఇరుక్కుపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బాధితులను రక్షించేందుకు జరుగుతున్న చర్యలపై రాహుల్ ఆరా తీశారు. దాదాపు 20 నిమిషాల పాటు ఇద్దరూ మాట్లాడుకున్నారు. సహాయక సిబ్బంది చేపడుతున్న చర్యలను రాహుల్ కు రేవంత్ వివరించారు.బాధితులను రక్షించేందుకు సహాయక సిబ్బంది సొరంగంలో 13.5 కిలోమీటర్ల లోపల వరకు వెళ్లారు. మరో అర కిలోమీటరు వెళ్లాల్సివుండగా మట్టి, నీటి కారణంగా అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ అడ్డంకులను అధిగమించి ప్రమాద స్థలికి వెళ్లేందుకు సహాయక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఈ సందర్భంగా హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. మహిళ విభిన్న పాత్రలు పోషిస్తూ ఎన్నో బాధ్యతలను నిర్వహిస్తుందన్నారు. కుటుంబ భాద్యతలను మోస్తూ సభ్యులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా తన కర్తవ్యాన్ని నిర్వహిస్తుంది. అలాంటి మహిళలు ఆర్థిక భరోసా లేకుండా సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారికి ఆర్థిక స్వావలంబన కలిగే విధంగా కృషి చేస్తున్నామని అసదుద్దీన్ ఓవైసీ తెలిపారు. కుట్టు మిషన్‌లను అందిస్తూ, ఇంటివద్దనే మహిళలు ఉపాధి పొందే విధంగా సహకారం అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ కుటుంబానికి ఆర్థిక భరోసా అందించాలని సూచించారు. కుటుంబానికి తన సహాయం అందితే ఆ కుటుంబం మరింత ఆర్థిక స్వేచ్ఛ పొంది సంతోషంగా ఉంటుందని ఎంపీ అభిలాషించారు. ఇమిలిబన్‌లో నిర్వహించిన ఈ ప్రోగ్రాంలో 25మంది మహిళలకు కుట్టు మిషన్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో యాకుత్‌పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్‌తో పాటు స్థానిక ఎంఐఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## కొడుకును కాపాడబోతు విద్యుత్ షాక్ కు గురైన తండ్రి మృత్యువాత

### పొలంలోయూరియ చళ్ళుతుండగా ఘటన

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 23 :**



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణాన్ని బలికొంది. వ్యవసాయ పొలంలో యూరియ మందు చళ్ళుతుండగా కొడుకుకు విద్యుత్ షాక్ తగలగా కాపాడే ప్రయత్నంలో తండ్రి మృత్యువాత పడిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు.... మూడుచింతలపల్లి మండలం అనంతారం గ్రామానికి చెందిన బుద్ది వెంకటేష్( 40) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. యూరియ మందు చల్లెందుకు పొలానికి వెళ్లగా ఆదివారం కావటంతో ఇంటివద్దే ఉన్న కొడుకు బుద్ది సృజన్ తండ్రితో కలిసి పొలానికి వెళ్ళాడు. తండ్రికి సాయంగా యూరియ మందు చళ్ళుతున్న తండ్రికి గణపలతో అందిస్తున్నాడు. ఈ క్రమంలో వరి గట్టు( వరం) పై నడుస్తుండగా పొలంలో వేలాడుతున్న విద్యుత్ వైర్లు కొడుకు ఎత్తుకున్న మందు గంపకు తగలింది. ఒక్కసారిగా అరుస్తూ కేకలు వేస్తున్న సృజన్ ను చుసి తట్టుకోలేక కాపాడే ప్రయత్నం చేసాడు. కొడుకును కాపాడే ప్రయత్నంలో తండ్రికి విద్యుత్ షాక్ తగిలి వికతజీవిగా కనిపించడు. విషయాన్ని గుర్తించిన స్థానికులు వైద్య సేవల నిమిత్తం అస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. ఈ ప్రమాదంలో కొడుకు సృజన్ కు బుజము పై ఎముక విరుగగా చికిత్స పొందుతున్నట్లు సమాచారం. విద్యుత్ వైర్ల సమస్య పై విద్యుత్ అధికారులకు సమాచారం, పిర్యాదులు చేసిన స్పందించలేదని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వాపోతున్నారు. గ్రామసభల్లోను, ప్రజా పాలన సభలోనూ ఈ సమస్య ను వివరించిన రైతుల ప్రాణాలతో విద్యుత్ అధికారులు చలగాటం ఆడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా విద్యుత్ సమస్య పరిష్కరించి రైతులతో పాటు భాదిత కుటుంబాన్ని ప్రభుత్వం, విద్యుత్ అధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

## దేవుని సంఘం విశ్వవిద్యాలయ యవ్వనస్థుల స్వచ్ఛంధ సమూహం, మలక్ పేట్, కాల డేరా లో స్ట్రీట్ క్లీనింగ్ - 200 మంది పాల్గొనుట

**సికింద్రాబాద్ తెలంగాణ వీణ**

23వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో 'గ్రీన్ ఎర్త్' ప్రాజెక్టును చేపట్టి భూమి యొక్క పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ %ూాజ్మ% సభ్యులు, వారి కుటుంబాలు, స్నేహితులు మరియు సహెూద్యోగులతో సహా దాదాపు 200 మంది వాలంటీర్లు తమ సెలవులను స్థానిక సమాజాన్ని శుభ్రం చేయుటకు ఉపయోగించారు. అనేది దేవుని సంఘము ప్రపంచ పరిచర్య సంస్థ యొక్క విశ్వవిద్యాలయ యవ్వనస్థుల స్వచ్ఛంధ సమూహం (జనరల్ ఛైర్మన్ పాస్టర్ కిమ్ జూ–చ్యోల్, ఇకపై దేవుని సంఘము అని పిలుస్తారు). సమూహం యొక్క పేరులో ' ఆది నుండి అంతం వరకు రక్షిద్దాం వరకు భూమిని రక్షించండి)'అని అర్థం సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

బలాలా సాహెబ్ గారు " " అంటూ కృతజ్ఞతలు తెలిపారు.కార్పొరేటర్ షేక్ మొహియుద్దీన్ అబ్రార్ గారు ప్రశంసించారు. జోనల్ కమిషనర్ వెంకన్న గారు, డిప్యూటీ కమిషనర్ జయంత్ గారు "%హ్బఐవత్ం ఎశీఱఅస్త్ర షశీఅఎవతీటబశ్రీ షశీతీఎ%" అంటూ అభినందనలు తెలిపారు.మలక్‌పేట రుద్ర శ్రీనివాస్ గోవింద్ రెడ్డి (ఎస్ఎస్) జవాన్ సురేష్ (శానిటరీ సూపర్‌వైజర్) మహేందర్ మరియు టి.శ్రీహరి (శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్) పాల్గొన్నారు.ప్రపంచవ్యాప్తంగా 3.7 మిలియన్ల మంది విశ్వాసులతో కూడిన దేవుని సంఘం, పరిశుద్ధ గ్రంథం ప్రకారం తండ్రియైన దేవుడిని మరియు తల్లియైన దేవుడిని విశ్వసిస్తుంది. వారు పస్కాతో సహా క్రొత్త నిబంధన యొక్క మూడు మార్ల ఏడు పండుగలను



ఆచరిస్తారు మరియు వారి పొరుగువారి పట్ల ప్రేమను ఆచరణలో పెడతారు. వారు విపత్తు ఉపశమనం, వాతావరణ మార్పుల ప్రతిస్పందన మరియు రక్తదానంతో సహా ప్రపంచవ్యాప్తంగా 29,700 కంటే ఎక్కువ సామాజిక సహకార కార్యకలాపాల్లో పాల్గొన్నారు.











## మున్నూరు కాపు నిరసన దీక్షకు మద్దతు తెలిపిన లాలాపేట్ మున్నూరు కాపు నాయకులు గర్షమోహన్

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**


మున్నూరు కాపు కాపు నిరసన దీక్షకు లాలాపేట్ మున్నూకు కాపులు సంగీభావం తెలిపారు. మున్నూరుకాపు రాష్ట్ర సంఘాల ఆధ్వర్యములో ఇందిరాపార్కు వద్ద చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమానికి లాలాపేట్ నుంచి పలువురు మున్నూరు కావులు తరలివెళ్లి సంఘీభావం తెలిపారు. మున్నూరుకాపు కులాన్ని కుల గణనలో తక్కువగా చేసినందుకు, కార్పొరేషన్ ఏర్పాటుకు రూ. 2 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని, ప్రభుత్వానికి చేమాండ్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్.డి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిబాబా, గర్ష మోహన్, పార్వతి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## డి.డి.కాలని నారాయణ హైస్కూల్లో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

**తెలంగాణ వీణ హైదరాబాద్....**


అంబర్ పేట్ డి.డి.కాలని నారాయణ హైస్కూల్లో నిర్వహించిన అకడమిక్ ఫేయిర్ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగావిధ్యార్థులు వారిసృనాత్మకతకు అద్దం పట్టేలా వివిధ అంశాల్లో ప్రయోగాలను ప్రదర్శించారు.వారు తమారు చేసిన ఎగ్సిబిట్స్ ద్వారా రాబోయే తరాలకు కావలసిన కనీస అవసరాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్దిని వాటి అవసరాలను కళ్ళకుకట్టేలా తల్లిదండ్రులను, అతిథులను అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సాజియా, నాగరాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారువైద్య ఉచితంగా వైద్య పరీక్షలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి ఎం గోపాల్ రెడ్డి, ఏటీఎం బాలపరమేశ్వర రావు, ప్రిన్సిపాల్ సవిత,కో ఆర్డినేటర్లు, ఆజాద్, భవాని, నూర్ జహాన్, ఏ.వో. మల్లికొర్జున్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## సందడిగా గోపోజు వివాహ వేడుక..

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

గోపోజు సదానందం, హంసవేణి దంపతుల ఏకైక పుత్రిక గోపోజు జయంతి మనోగ్న వివాహం ముత్తోజు తిరుపతమ్మ, క్రీ.శే.రాజు దంపతుల ద్వితీయ కుమారుడు శ్రీధర్ తో శుక్రవారం బీహెచ్ఎల్, చందానగర్లోని సప్తపది క్రిస్టల్ గార్డెన్స్ లో మేళా తాళాలతో వైభవంగా జరిగింది. మనోగ్న, శ్రీధర్ వివాహ వేడుకలో ప్రముఖులు, కుటుంబీకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ చారి, పోత్కనూరి దేవేంద్రాచారి, నాందేవ్, సుకుమార్, పి.వెంకటేశ్వర్లు, పి.రమేశ్, పి.మురళీ, శేఖర్, శ్రీకాంత్, సుధాకర్, రఘువీర్, దయానంద్, పి. సంతోశ్, పి. సాయి, వెంకటేశ్ తో పాటు కుల పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.



G9 TV
తెలుగు

తెలంగాణ వీణ
నిజం నిర్భయ తెలుస్తాం..
తెలుగు దినపత్రిక

For Advertisements
8328209811

Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

## తెలుగుదేశం పార్టీని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

**రాపోలు నరసింహ**
**తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు**

**తెలంగాణ వీణ రామన్నపేట ఫిబ్రవరి 23**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో మాట్లాడుతూ, కెసిఆర్ అధికారం పోయిన తర్వాత 14 నెలలు ఫామ్ హౌస్ లో ఉండి ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రతిపక్ష నాయకునిగా పోరాటం చేయకుండా లేసొచ్చి వారి పార్టీ ఆఫీసులో మరలా తెలంగాణకు చంద్రబాబు వస్తున్నారని మరల వస్తే తరిమికొడదాం అనే విధంగా మాట్లాడడం చాలా సిగ్గుచేటు. ఎందుకు తెలుగుదేశం పార్టీని తెలంగాణ నుంచి తరిమేయాలి కేసీఆర్. తెలంగాణలో సంపాద సృష్టించినందుకా? తెలంగాణలో లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించినందుకా? విజన్ 2020 పేరుతో ప్రపంచ పటంలోని తెలంగాణని అగ్రగామిగా నిలబెట్టినందుకా? తెలుగుదేశం పార్టీ ఒకటే తెలంగాణలో ఎందుకు ఉండొద్దు?తెలుగుదేశం పార్టీని చూస్తే నీకెందుకు అంత భయం? తెలుగుదేశం పార్టీపై నీ నోటి దురదతోనే కదా పోయే పరిస్థితి వచ్చింది? గెలవాలంటే వందనాలు కావాలి?కానీ ఇంటికి పంపియాలంటే ఇద్దరు ముగ్గురు చాలు?తెలుగుదేశం పార్టీకి గ్రామ గ్రామాన కరుడుగట్టినటువంటి కార్యకర్తలు ఉన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం.తెలుగుదేశం పార్టీ అంటేనే నాయకులను తయారు చేసేటటువంటి ఒక కర్మాగారం.మీలాంటి నాయకుల వల్ల తెలుగుదేశం పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదు. తెలుగుదేశం పార్టీ అంటేనే ఒక విజన్.తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇచ్చినటువంటి పార్టీ.తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు కూడా ఆదరణ తగ్గదు.మీ బిడ్డ పోయి జైల్లో కూర్చుంటే ఒక రెండు రోజులు కూడా రోడ్ల మీద కూర్చునే పరిస్థితి అభిమానులకు లేదు. అదే చంద్రబాబు నాయుడుని అకారణంగా ఉద్దేశపూర్వకంగా కక్షలు గట్టి అరెస్టు చేసి జైల్లో పెడితే ప్రపంచ దేశాలలో ఉన్నటువంటి తెలుగు వారందరూ కూడా రోడ్లెక్కి ఎవరిని ఎక్కడ పంపియాలో అక్కడ పంపించారు. తెలంగాణ ఒక మంచి రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ఉన్నటువంటి రాష్ట్రాన్ని చంద్రబాబునాయుడు విజన్ 2020 తోనే విపరీతమైన సంపద సమకూరిన రాష్ట్రాన్ని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కెసిఆర్ గద్దెనెక్కి రాష్ట్రాన్ని మొత్తం అప్పుల పాలు చేసి దివాళ చేసిన పరిస్థితి నువ్వే కదా? నీకు ఎలాంటి విజన్ లేదు.నీకు విజన్ ఒకటే రెచ్చగొట్టడం మీరు అధికారంలోకి రావడం మీ పిల్లల్ని కుర్చీలో కూర్చోబెట్టడం.మీ పార్టీ



ఢిల్లీలో,ఆంధ్రాలో,ముంబైలో అన్ని రాష్ట్రాల్లో ఉండొచ్చు కానీ చంద్రబాబు నాయుడు తెలంగాణకు రావద్దా? తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు మీకు ముందు రోజుల్లో తగిన బుద్ధి చెప్తారని



# లయన్స్ క్లబ్ సేవలు గ్రామాలకు విస్తరించడం అభినందనీయం - డిస్టిక్ గవర్నర్ కృష్ణ ప్రసాద్

**తెలంగాణవీణ ,కుషాయిగూడ :**

లయన్స్ క్లబ్ సేవ సేవలను మారుమూల పల్లెటూరు గ్రామాలకు విస్తరింపడం ఎంతో అవసరమని జిల్లా 320 సి డిస్టిక్ గవర్నర్ కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. భాగ్యనగర్ గ్రీన్ సిటీ లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ అఫీషియల్ విజిట్ కార్యక్రమం రాధిక చౌరస్తాలోని స్వాగత్ గ్రాండ్ లో క్లబ్బు అధ్యక్షురాలు రమాదేవి, క్లబ్బు ఫౌండర్ లయన్ మండా సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిస్టిక్ గవర్నర్ కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవలను ఉపయోగమైన చోటికి విస్తరిస్తుండడం అభినంద నీయమన్నారు. ఇలాంటి కార్య క్రమాలు నిర్వహిస్తున్న భాగ్యనగర్ గ్రీన్ సిటీ క్లబ్ కు తమ వంతు సహకారం అందిస్తాం అన్నారు. ఈ సందర్భంగా అమెరికాలో మెల్బోర్న్ లో జరిగిన అంతర్జాతీయ జిల్లా గవర్నర్ల సదస్సులో స్వీకరించబడిన అంతర్జాతీయ లైన్స్ క్లబ్ పిన్నులను ఉత్తమ లయన్లైన వాటిలోజు జ్యోతిర్మయాచారి, రమాదేవి, సాయిప్రసాద్ ,సాయి గౌడ్ లకు అందజేశారు.. లయన్ మండా సురేష్ లాంటి సేవా తత్పరులు ఉన్నతమైన పదవిలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు తమ వంతు సహకారం అందిస్తామని గవర్నర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు విజయ్ కుమార్, రీజన్ చైర్పర్సన్ మనోజ్, జోన్ చైర్ పర్సన్ ప్రసాద్,లయన్ సుఖేందర్ రెడ్డి, రామారావు, మండా సురేష్, లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి క్,అధ్యక్షురాలు రమాదేవి, కార్యదర్శి సాయి ప్రసాద్, కోశాధికారి సాయి గౌడ్, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కలకొండ బిక్షపతి లయన్, కలకొండ మధుసూదనాచారి, తదితరులు పాల్గొన్నారు.






## అత్యంత వైభవంగా యాదగిరిగుట్ట ప్రధాన ఆలయం దివ్య విమాన స్వర్ణ గోపుర ప్రారంభం

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయం దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఉదయం 11 54 నిమిషాలకు ప్రారంభించారు.ఆగమశాస్త్ర ప్రకారం జరిగిన ఈ స్వర్ణ తాపడం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎంపీలు, ఎమ్మెల్యేలు,మఠాధిపతులు, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఈవో భాస్కరరావు తో సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు ఈ రోజు ఉదయం11.54 గంటలకు మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో ముఖ్యమంత్రితో సహ పలువురు ప్రముఖులు పాల్గొన్న ఈ స్వర్ణ విమాన గోపురం దేశంలోనే ఎత్తైనది గా రికార్డు నెలకొంది.50.5 అడుగుల ఎత్తు.10,759 చదరపు అడుగుల వైశాల్యం. 68 కిలోల బంగారం, 3.90 కోట్ల ఖర్చు.ఉదయం 11.54 గంటలకు మూలా నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తాన శ్రీసుదర్శన లక్ష్మీనరసింహ స్వామివారికి గోపురాన్ని అంకితం చేశారు.వానమామలై మఠం 31వ పీఠాధిపతులు రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు.










## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

### పాల్గొన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**తెలంగాణ వీణ వలిగొండ మండలం ఫిబ్రవరి 23**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని అరూరు గ్రామంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ఉమామహేశ్వర స్వామి ఆలయంలో గణపతి సుబ్రహ్మణ్యాన విగ్రహం శివలింగ ధ్వజ స్తంభ ప్రతిష్టాపన ఆదివారం వైభవంగా జరిగింది. గజ స్తంభానికి ధాన్యాధివాసం హెూమక క్రతులను పూర్ణమతి కార్యక్రమాలు శాస్త్రవేత్తంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిట్టి రెడ్డి వెంకటరామిరెడ్డి ,మాజీ ఎంపీపీ చిట్టి జనార్దన్ రెడ్డి ,ప్రవాస భారతీయుడు సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, బండారు నరసింహారెడ్డి , మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి , పట్టణ అధ్యక్షులు కంకలకిష్టయ్య, బత్తిని సహదేవ్ , కాసుల వెంకన్న,బిజెపి యువ నాయకులు చిట్టెడి

అభి తేజ్ రెడ్డి, కొండూరు భాస్కర్, కొండూరు సాయి, గ్రామ పెద్దలు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ధర్మారం -తెలంగాణ వీణ ఫిబ్రవరి 23**

ధర్మారం మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా లింగాల ఆనందరావు, ఆలయ చైర్మన్ గా చింతల రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్ రాజేశం, వైస్ చైర్మన్ గా బి. మల్లయ్య, టి. గంగయ్య, కోశాధికారిగా పోన్నవేని స్వామి, ప్రచార కార్యదర్శిగా కె. మల్లేశం, ఎస్ రవికుమార్, ముఖ్య సలహాదారులుగా దూడ నర్సయ్య ,దాసరి చంద్రయ్య ,కార్యవర్గ సభ్యులుగా కుమారస్వామి, మహేష్ ,బాలయ్య, మల్లయ్య, రాజలింగం, సత్తయ్య, పోచయ్య ,కొమురయ్య, అంజయ్య ,రామయ్య, చుక్కారెడ్డి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## గడ్డిపల్లి మోడల్ స్కూల్లో ఘనంగా జరిగిన వార్షిక (అన్యువల్ డే), క్రీడా మరియు వీడ్కోలు పార్టీ సంబరాలు

**తెలంగాణ వీణ గరిడేపల్లి మండల ప్రతినిధి ఫిబ్రవరి 23:**

గడ్డిపల్లి మోడల్ స్కూల్లో వార్షిక దినోత్సవం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఆదర్శ పాఠశాలల డిప్యూటీ డైరెక్టర్ నెల్లూరు దుర్గాప్రసాద్ పాల్గొని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను అభినందిస్తూ, వారికి మెమెంటో అందజేశారు. విద్యార్థులు కష్టపడి రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని గురువుల పట్ల, సమాజం పట్ల మంచి వైఖరిని కలిగి ఉండాలని, పరీక్షలకు శుభాభి వందనాలు తెలియజేశారు. అలాగే క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ బహుమతులను తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్నకుమారి మరియు ఉపాధ్యాయ సిబ్బంది బహుమతులు అందించారు. డాక్టర్ జె ప్రసన్నకుమారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలలో కూడా ప్రతిభను కనపరచి మీ లక్ష్యాలను అందుకోవాలని వారికి శుభాశీస్సులు కలగాలని ఆశీర్వదించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు పార్టీ సమావేశంలో విద్యార్థులు తమ కళాశాల అనుభవాలను, మిత్రులతో పంచుకుంటూ ఈ కళాశాలకు మరియు చదువు నేర్పిన గురువులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ కళాశాల పేరును నిలబెడతామని, కచ్చితంగా మా లక్ష్యాలను చేరుకుంటామని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులందరూ తమ గమ్యం చేరుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ జె. ప్రసన్నకుమారి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.















## ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్గాగా అక్రమ నిర్మాణాలు. పట్టించుకోని అధికారులు

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 23, తెలంగాణ వీణ**

ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్గాగా అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అంబటిపల్లి గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేసిన ప్రహరీగోడ కూల్చి వేశారనీ.ఇంకా గ్రామం లో చాలా అక్రమ కట్టడాలు ఉన్నాయి.వాటిని పై కూడా అధికారులూ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సర్వే నెంబర్ 732 లో, 5, ఎకరాల 29 గుంటల ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాగా అందులో కొందరు ఇండ్ల నిర్మాణం చేశారు. కొందరు డబ్బులు ఏర్పాటు చేశారు.మరికొందరు వ్యవసాయ భూమి చేస్తున్నరు.ఇలాంటి వి అన్ని విచారణ జరిపి వారిపై కూడా చర్యలు తిస్కోవాలని గ్రామస్తులు కోరారు. ఇట్టి విషయం పై ఎం అర్ ఐ సీతారాం నాయక్ ను వివరణ కోరగా ఇంకా అక్రమంగా నిర్మించినా వాటిపై కూడా పై అధికారుల నుంచి అదేశాలు వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఉచిత యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్

**వెల్గటూర్ తెలంగాణ వీణ**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో పశువైద్యధికారి ఆదేశాల మేరకు కోటిలింగాల గ్రామంలో 21ఆవులు, ఎడ్లు,136 గేదెలకు యాంటీ రేబిస్ వాక్సినేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారిని డాక్టర్ పి శ్రీప్రియ, కోటిలింగాల గ్రామపంచాయతీ కార్యదర్శి అన్నమనేని శ్రీనివాసరావు, పశు వైద్య సిబ్బంది నాగరాజు, వెటర్నరీ అసిస్టెంట్మానస,నవీన్ కుమార్,రాంకుమార్, చంద్రయ్య,మల్లేశం గోపాలమిత్ర రైతులు ఓదెలు,గంగన్న,శేఖర్,రాజు, కొమురయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**ధర్మారం -తెలంగాణ వీణ ఫిబ్రవరి 23**

ధర్మారం అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో దేశావ్యాప్తంగా మనజాతీయ పతకం ఎగురావేయడం అనవయితీగా వస్తుందని రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అదేశలా అనుసరం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా లో మరియు అన్ని మండలంలో జెండా ఆవిష్కరణలు ఎగురావేయడం జరిగిందని పెద్దపల్లి జిల్లా కేంద్రం తో పాటు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి, ధర్మారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి సంగేమ్ రాజకుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎండీ రఫీ, ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఓడ్న శంకరయ్య, గాజుల నర్సయ్య, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు మహా సంకల్పం అవసరం. పీఏసీఎస్ చైర్మన్ కాకి రాల హరిప్రసాద్.

**తొర్రూరు ఫిబ్రవరి 23 (తెలంగాణ వీణ)**

తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవనంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.పలు గ్రామాలకు చెందిన యువకులు రక్తదానంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ....రక్తదానం మహాదానమని, ఆపద సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు రక్తం అవసరం అవుతుందన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. యువత సేవా కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగడం,అభినందనీయమన్నారు.రాజకీయాలు ప్రజల బాగు కోసమేనని, ప్రజలను అభివృద్ధికి తీసుకురావడమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, కాకిరాల అభిమానులు, పలు గ్రామాల నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చడం..
జనరల్
NEWS
సోమవారం 24 ఫిబ్రవరి 2025

# 50 సంవత్సరాల క్రితం భూమి కొనుగోలు చేశా

-నా సొంత జాగాలో నిర్మించుకున్న ప్రహరి గోడను కూల్చడం సరైనది కాదు

కాంగ్రెస్ నాయకులు కక్షపూరితంగా వ్యవహరించడం పై

బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేటి తిరుపతయ్య.

పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23, తెలంగాణ వీణ**

ఎన్నో సంవత్సరాల క్రితం కొనుగోలు చేసినటువంటి భూమిలో బిఆర్ఎస్ నాయకులు హనుమంత్ రెడ్డి. తండ్రి మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డిసొంత భూమిలో ప్రహరి గోడ నిర్మించడంతో ఇటీవల గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు కక్ష పూరితంగా అధికారులకు ఫిర్యాదు చేసి ప్రహరీ గోడ రాత్రి రాత్రి కూల్చడం ఎంతవరకు సమంజసమని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేటి తిరు పతయ్య. పిఎసిఎస్ చైర్మన్ హనుమంతు రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం లింగాల మండల కేంద్రంలో కేటి తిరుపతయ్య ఇంటిదగ్గర టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా అందరిని కలుపుకు పోయి అధికారులతో కలిసి అభివృద్ధి చేసేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 13 నెలల కాలంలోనే ఏకంగా టిఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తూ కక్షపూరితమైన నిర్ణయాలు తీసుకోవడం . ఇలాంటి దౌర్జన్య పాలన ఎక్కడ చూడలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలు లింగాల మండల ము లో చాలా ఎక్కువ అయ్యాయని. టిఆర్ఎస్ నాయకులు సొంతంగా తెచ్చుకున్న ట్రాక్టర్లు జెసిబిలు పే కూడా కాంగ్రెస్ నాయకుల కన్ను పడిపోలీసులతో అనేక ఇబ్బందులు పెట్టడం సరైనది కాదని ఆరోపించారు. ఒక బీఆర్ఎస్ పార్టీ నాయకుడు . హనుమంతు రెడ్డి సింగిల్ విండో వెంకట్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇంట్లో ఇద్దరు ప్రజాప్రతినిధులుగా కొనసాగుతుంటే జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు కక్షపూరితమైన చర్య తీసుకోవడం సరేంది కాదు. వీరికే ఇలా ఉంటే సామాన్య టిఆర్ఎస్ నాయకులకు ఎలా ఉంటుందని వారు ప్రభుత్వాన్ని కోరారు. సామరస్యగా ఉండి గ్రామంలో ముకాముకి చూసుకోవాలి తప్ప పెద్దలు సంపాదించిన ఆస్తుల గురించి పోవడం ఏమిటనీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ. గత 50



సంవత్సరాల క్రితం 20 గుంటల భూమి మా తండ్రి వెంకట్ రెడ్డి కొనుగోలు చేశారని అట్టి భూమిలో పశువుల కొట్టం. గడ్డివాము. వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు. ఇట్టి స్థలములో పెట్టు కోసి ప్రహరి గోడ నిర్మించుకోవడం తప్ప . ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా. రాత్రి రాత్రి పోలీసులతో వచ్చి ప్రహరీ గోడ కూలగొట్టడం ఎంతవరకు కరెక్ట్ అని వారు అధికారుల ప్రశ్నించారు. కూలగొట్టడానికి వచ్చిన అకారులను ప్రశ్నించేటప్పటికి కూడా నోటీసులు ఇవ్వకుండా కుల కొట్టడం సరైనది కాదని ఒకవేళ ప్రభుత్వం భూమి ఉంటే నేనే స్వయంగా వదిలిపెడతానని . చెబుతే వెను తిరిగి వెళ్లిపోయిన రెండు రోజులకు రాత్రిపూట నాలుగు గంటల సమయంలో పోలీసు బందోబస్తుతో వచ్చి జెసిపికి కి నంబర్ ప్లేట్ కనబడకుండా అట్టి జెసిబి తో ప్రహరి గోడ ధ్వంశం చేశారని. అదేవిధంగా అడ్డుపోయిన ప్రజల పై లాటి చార్జి చేయడం ఏమిటది ప్రశ్నించారు.ఇదేనా కాంగ్రెస్ పాలన 732 సర్వే నెంబర్లు ఐదు ఎకరాల 29 గుంటల భూమి లో చాలా డబ్బాలు. వ్యవసాయ ఇల్లు. వ్యవసాయం చేయడం. మరెన్నో. అక్రమాలకు గురైనటువంటి మనందరికీ కళ్ళకు కట్టినట్టుగా అనిపిస్తుంటే అవి కాంగ్రెస్ నాయకులకు పట్టదా. ఒక హనుమంతు రెడ్డి తప్పు చేశాడా. అంటూ వారు డిమాండ్ చేశారు. అక్రమానికి గురైనటువంటి స్థలంలో కబ్జా చేసిన ప్రతి ఒకటి కూల్చివేయాలని వారు ప్రభుత్వ నీ కోరారు.. ఈ సమావేశంలో బి ఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు కోనేటి తిరుపతయ్య. శ్రీనివాసులు. బీ ఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి. మోహన్ రెడ్డి. బి ఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి జయంతి రెడ్డి తిరుపతి రెడ్డి భాస్కర్ రెడ్డి హనుమంతు నాయక్. డైరెక్టర్ నరసింహ. ఇంద్ర గౌడు. మైబు. వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు

# పుట్టు చీర పుట్టు పంచ శుభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ యం,పి,పి, సూర్య ప్రతాప్ గౌడ్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23, తెలంగాణ వీణ**

పెద్దకొత్తపల్లి మండలం వెలచర్ల గ్రామానికి చెందిన టీచర్ అంజి గారి ఆహ్వానం మేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో డి కె ఆర్ ఫంక్షన్ హాల్ వారి కుమార్తె, అనుశ్రీ కుమారుడు ఆదిష్ పుట్టు చీర పుట్టు పంచ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన. మాజీ యం,పి,పి, సూర్య ప్రతాప్ గౌడ్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంట మాజీ ఎంపిటిసి వెంకటయ్య సింగిల్ విండో చైర్మన్ బాలస్వామి , మాజీ ఎంపీటీసీ రవికుమార్ బై రాముడు నాగేంద్రం సురేష్ సీనియర్ నాయకులు యువకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారులి



# నాయినపల్లి మైసమ్మ కు పోటెత్తిన భక్తులు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23, తెలంగాణ వీణ**

నాయినపల్లి మైసమ్మ కు ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. నాగర్ కర్నూల్. మహబూబ్ నగర్. గద్వాల్.వనపర్తి . జిల్లాల తో పాటు హైదరా బాదు నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఆదివారం ఎక్కువగా భక్తుల పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు. ఆదే విధంగా మంగళ్ వారం. గురువారము కూడ భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు.భక్తులకు ప్రత్యేక దర్శనం కోసం 20 రూ క్యు లేను ద్వార దర్శనం ద్వారా వెల్లి దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం లో భక్తులకు మంచినీటి వసతి. మూత్రశాలలు మరుగుదొడ్లు. అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కొత్త వాహనాలకు పూజలు చేసేందుకు పూజారులు ఒక వాహనానికి 500 నుంచి 1000 చెల్లిస్తే పూజ చేస్తావని పూజారులు భక్తులను పట్టిపీడిస్తున్నారు. వాహన సామాగ్రి కొనుగోలు చేయాలంటే 1500 ఉండాల్సిందే. లక్షల రూపాయలు వేలం పాట పాడి దక్కించుకున్నామని మేము నిర్ణయించిన ధరకే భక్తులు కొనుగోలు చేయాలని వేలం పాట పాడిన పూజా సామాగ్రి వారు అన్నారు. అదేవిధంగా ఆలయం దగ్గర మద్యం దాబాలో విచ్చలవిడిగా అధిక రేట్లతో భక్తులను దోచుకుంటున్నారు. ఇప్పటికైనా దేవాలయాలకు సంబంధించి జిల్లా ఎండోమెంట్ అధికారి పర్యవేక్షణ చేసి నిర్ణయించిన ధరలకు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు భక్తులు కోరుతున్నారు.

# సమస్యల వలయంలో గ్రామాలు

లోపించిన పారిశుద్ధ్యం

వీధిలైట్లు లేక . అంధకారం లో గ్రామాలు

రోడ్లపైనే మురుగునీరు

పట్టించుకోని ప్రత్యేక అధికారులు

ఆందోళనలో గ్రామాల ప్రజలు

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 23**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోనీ ఎక్కడ వేసిన సమస్యలు అక్కడే తిష్ట వేశాయి. గ్రామాలలో త్రాగు నీరు, డ్రైనేజీ , చేత్త సేకరణ, వీధిలైట్లు తదితర సమస్యలు తిష్ట వేశాయి. సమస్యలు ఎవరికి చెప్పాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచుల పదవీకాలం పూర్తయి సంవత్సరం పూర్తయింది. రాష్ట్ర ప్రభుత్వం మండలానికి ఒక స్పెషల్ అధికారి, గ్రామానికి ఒక స్పెషల్ అధికారి,నీ నియమించారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మండల స్పెషల్ అధికారి గ్రామాల స్పెషల్ అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. స్పెషల్ అధికారులు గ్రామాలను సందర్శించకపోవడంతో అభివృద్ధికి ఆమడ దూరంలో దర్శనమిస్తున్నాయని అంటున్నారు. పలు గ్రామాలలో వీధిలైట్లు వెలుగక గ్రామాలు చీకటి మయంగా మారుతున్నాయి. దీంతో అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయి. ఒక్కొక్క గ్రామంలో అయితే నెలల తరబడి చేత్త సేకరణ చేయకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తున్నాయి. దీంతో దోమలు ఈగలకు నిలయంగా మారడంతో రోగాల బారిన పడి ప్రమాదాలు లేకపోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. డ్రైనేజీలు నుండి రోడ్లపైనే పారుతుండడంతో పట్టించుకునే నాధుడే లేకపోలేదు. గ్రామపంచాయతీలో సర్పంచ్ లు ఉన్న సమయంలో మల్టీపర్పస్ ద్వారా ప్రతిరోజు చెత్త సేకరణ చేసి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తీసుకు వెళ్లేవారు వారానికి ఒక్కసారి డ్రైనేజీ కాలువలు తీయించేవారు. నీటి ట్యాంకులను 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసేవారని, గ్రామాలలో వీధిలైట్లు వేసి గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేవారని ఇప్పటివరకు మండల స్పెషల్ అధికారులు కనీసం వారానికి 15 రోజులు నెలకు ఒకసారి గ్రామంలో పర్యటిస్తే గ్రామంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం దొరికేదని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా మండల స్పెషల్ అధికారులు గ్రామాల స్పెషల్ అధికారులు గ్రామాలలో పర్యటించి గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉందని, వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు పిక్క గణేష్. స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే





తిష్ట వేశాయి. త్రాగునీటి సమస్య, రోడ్ల గుంతల సమస్య, రోడ్ల పైన మురుగునీరు పారే సమస్య, ఉండడంతో గ్రామాలు అభివృద్ధికి కుదుపడుతుంది. ప్రజలకు సౌకర్యాలు సక్రమంగా అందడం లేదు. అధికారులు అందుబాటులో ఉండడం లేదు. సమస్యలను పరిష్కరించాలి బండ శ్రీనివాస్ రైతు సంఘం మండల



నాయకులు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి. అధికారులు సమయపాలన పాటించడం లేదు. కార్మికులకు సక్రమంగా జీతాలు అందడం లేదు. ప్రజలకు సరైన రీతిలో సేవలు అందడం లేదు. గ్రామాల్లో సమస్యలు ఉన్న వాటిని పట్టించుకునే నాధుడే లేదు.

# ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

సంఘటన స్థలంలో పరిస్థితిని సమీక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు

ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో కలిసి సొరంగంలోని వెళ్లిన మంత్రి జూపల్లి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23, తెలంగాణ వీణ**

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగ మార్గంలో పైకప్పు కూలిన ఘటనలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు టన్నెల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. వారిని కాపాడేందుకు ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలు లోపలికి వెళ్లాయి. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ.. అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. సహాయక చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా లోకో ట్రైన్ లో సొరంగంలోకి వెళ్లారు.సొరంగం లోపలికి ఆక్సిజన్ పంపుతున్నామని, వాటర్ తోడేసే పనులు నిరంతరం సాగుతున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. రెస్క్యూ టీమ్లు రాత్రి నుంచి అక్కడే పని చేస్తున్నాయని చెప్పారు. కూలిన మట్టి, నీరు చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని, వాటిని తొలగించే పనిలో సహాయక బృందాలు శ్రమిస్తున్నాయని మంత్రి జూపల్లి. ఇప్పటికే టన్నెల్ బోర్ మిషన్ (%టీబీఎం%) వరకూ సహాయక బృందాలు చేరుకున్నాయని, కార్మికులను రక్షిస్తామని మంత్రి జూపల్లి ధీమా వ్యక్తం చేశారు.



# భరత్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన సనత్ నగర్ బిజెపి నాయకులు

**హైదరాబాద్: తెలంగాణ వీణ**

ఇటీవల బీజేపీ మహంకాళీ సికింద్రాబాద్ జిల్లా నూతన అధ్యక్షులు గా బాధ్యతలు స్వీకరించిన గుండగోని భరత గౌడ్ కు పలువురు బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం సనత్ నగర్ నియోజకవర్గం బిజెపి నాయకులు భరత్ గౌడ్ ఇంటికి వెళ్ళి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు . బీజేపీ సనత్ నగర్ నియోజకవర్గం నాయకులు ఆకుల మహేష్, %%. శ్రీనివాస్ రావు, సుమన్ కుమార్, సుధాకర్ ముదిరాజ్, కుషాల్ కుమార్, శివ ప్రసాద్,అశ్విని శ్రావణ్ ,నాగార్జున తదితరులు భరత్ గౌడ్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పిల్లి రామరాజ్ యాదవ్ ను కలిసిన బిజెపి నాయకులు

**తెలంగాణ వీణ ఫిబ్రవరి 23 రామన్నపేట**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకులు,నల్గొండ నియోజక వర్గ కంటేస్టేడ్ ఎంఎల్ఏ పిల్లి రామరాజు యాదవ్ ని బీజేపీ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మరియు బీజేపీ రామన్నపేట మండల కార్యదర్శి బాత్క నరేష్ యాదవ్, బైకాని శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ యాదవ్,రేపాక లింగస్వామి , రెపాక జంగయ్య మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ వీణ ఫిబ్రవరి 23 రామన్నపేట**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1994-1995 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్య నేర్పిన, ప్రస్తుత ఉపాధ్యాయులైన లక్ష్మి నరసింహరావు, పద్మయ్య, చంద్ర శేఖర్ రెడ్డి, తవుటం భిక్షపతి, కౌసల్య, నరహరి, వెంకయ్య, జనార్దన్, రజాక్, కృష్ణమూర్తి లను సార్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దొంత వెంకటేష్, సింగనబోయిన రామస్వామి, సబ్బం నరేందర్, పబ్బునారాయణ, రవ్వ వెంకటేశం, సింగరావు నరసింహ, ఎర్వ వీరేశం, కాటేపల్లి అశోక్, ఎర్రం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పిల్లి రామరాజ్ యాదవ్ ను కలిసిన బిజెపి నాయకులు

**తెలంగాణ వీణ ఫిబ్రవరి 23**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకులు,నల్గొండ నియోజక వర్గ కంటేస్టేడ్ ఎంఎల్ఏ పిల్లి రామరాజు యాదవ్ ని బీజేపీ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మరియు బీజేపీ రామన్నపేట మండల కార్యదర్శి బాత్క నరేష్ యాదవ్, బైకాని శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ యాదవ్,రేపాక లింగస్వామి , రెపాక జంగయ్య మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.




## వెంకట పుర ఉమాసంఘమేశ్వర ఆలయ జీర్ణోద్ధరణ స్వర్ణోత్సవ శత కుంభాభిషేక కళ్యాణ వేడుకలు

**నిజాంపేట్ తెలంగాణ వీణ**

నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామంలో శ్రీ వెంకటాపుర ఉమా సంగమేశ్వర స్వామి వారి మహాశివరాత్రి స్వర్ణోత్సవ వేడుకలు 23/02/2025 ఆదివారము ఉదయం 9 గంటల నుండి 1. గురు ప్రార్ధన, విఘ్నాహర గణపతి పూజ, గోపూజ వృషభ పూజ, స్వస్తి పుణ్యా వచనం, పంచగవ్య విధి, రక్షసూత్ర ధారణ , గ్రహ మండల ఆవాహనది పూజలు, అగ్ని ప్రతిష్టాపన , అష్టోత్తర శత కలశ స్థాపన (108), బలిహరణ, మహా పూర్ణహుతి , మరియు సాయంత్రము స్వామివారికి విశేష రాజోపచార పూజ . 24/02/2025 సోమవారము అన్నపూజ , ఉమా సంగమేశ్వర లీల కళ్యాణ మహొత్సవము కావున భక్తులందరూ మహొత్సవంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపను పొందగలరు. 27/02/2025 గురువారం రోజున కుస్తీ పోటీలు మరియు జాతర జరుగును. ఈ ఉత్సవాలలో ఆలయ సేవకులు భక్తులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొని విజయవంతం చేయగలరు.



## పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదు

**మైనార్టీ గ్రాడ్యుయేట్స్ , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదు...**

**కాంగ్రెస్ సర్కార్ మైనార్టీలను చిన్నచూపు చూస్తుంది...**

**మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారు...**

**బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు అఫ్జర్ పాషా**

**కరీంనగర్ తెలంగాణ వీణ**

జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదని , మైనార్టీలను చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు ఈ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు, టీచర్స్ తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు అఫ్జర్ పాషా తెలిపారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఫ్జర్ పాషా మాట్లాడుతూ పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనవడ సాధించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల , టీచర్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అందుకే ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితిని కొని తెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్టభద్రుల , టీచర్స్ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యంగాప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచినా నేటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థినరేందర్ రెడ్డి విద్య వ్యాపారి అని , నిరుద్యోగుల సమస్యల కోసం ఏనాడు ఆయన మాట్లాడింది , కొట్లాడింది లేదని ఘాటుగా విమర్శించారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే పట్టభద్రులు, టీచర్స్ తమ ఓటుతో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. పాలన చేతకాకుండా మొద్దు నిద్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేల్కొనే విధంగా చేయాల్సిన బాధ్యత టీచర్స్, పట్టభద్రులపైనే ఉందన్నారు.




ప్రధానంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగి బెనిఫిట్స్ ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. అందుకే కాంగ్రెస్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా నిలబెట్టే లేకపోయిందని ఎద్దేవా చేశారు. కమిషన్ల ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యమేలుతుందని, ప్రజా భవన్ వేదికగా ఈ తంతు జరుగుతుందన్నారు. మైనార్టీలు గుడ్డిగా కాంగ్రెస్ కు ఓటు వేసే రోజులు పోయాయన్నారు. మైనార్టీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, మైనార్టీలకు మోడీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి , మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజ్, సిద్ధిక్ షాదాబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్, కార్యదర్శి సాబీర్, ఉపాధ్యక్షుడు సైద్, ఫయాజ్ చిస్తీ తదితరులు పాల్గొన్నారు.

## జరగబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్లు తెలంగాణ భవిష్యత్తుకు కీలకం

**.బిఆర్ఎస్ పట్టభద్రుల , టీచర్స్ ల విశ్వాసం కోల్పోయింది.. అందుకే పోటీకి దూరమైంది..**

**తక్కువ వ్యవధిలోనే కాంగ్రెస్ సర్కార్ తీవ్ర వ్యతిరేకత మూట గట్టుకుంది..**

**బిజెపికి విశేష ప్రజాదరణ లభిస్తుంది..తాజా సర్వే ప్రకారం 41% ఓట్ షేర్ తో బిజెపి బలం పెరిగింది..**

**గ్రాడ్యుయేట్స్ , టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టిస్తుంది..**

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ....**

**కరీంనగర్ తెలంగాణ వీణ**

జరగబోయే పట్టభద్రుల , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తుకు కీలకంగా మారనున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని ఆదివారం రోజున హుజురాబాద్ బిజెపి పట్టణ మండల అధ్యక్షులు తూర్పాటి రాజు రాముల కుమార్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బిజెపి కి దేశంలోనే కాకుండా , తెలంగాణ ప్రజల్లో కూడా బలమైన ఆదరణ లభిస్తుందని , అన్ని వర్గాల ప్రజల ఆదరణతో, ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే 41 శాతం ఓటు షేర్ సాధించే అవకాశం ఉందని ప్రముఖ సర్వే ఏజెన్సీలరిపోర్ట్ విడుదల చేసిందని, ప్రస్తుతం జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ ప్రభంజనం కనబడుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల , టీచర్స్ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని , బిఆర్ఎస్ పూర్తిగా వారి విశ్వాసాన్ని కోల్పోయిందని అందుకే నేడు పోటీ చేయలేని పరిస్థితికి వచ్చిందన్నారు. అలాగే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనతి కాలంలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకత మూట గట్టుకుందన్నారు. నిరుద్యోగ భృతి నెలకు



4000 అందిస్తామని నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిందన్నారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అందుకే పట్టభద్రులు, టీచర్స్ ఈ ఎన్నికల్లో బిజెపి వైపు చూస్తున్నారన్నారు. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘోర పరాభవం తప్పదన్నారు.ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలు భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి, బంగారు రాజేంద్రప్రసాద్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ భూత్ ఇన్చార్జిలు ముప్పు మహేష్ చిదురాల శ్రీనివాస్ రావుల వేణు తిప్పపతిని రాజు అంకటి వాసు పచ్చీస్ ప్రభారులు జిల్లా నాయకులు పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఊటుకూరు గ్రామంలో ఉచితవైద్య , రక్తదాన శిబిరం

**గంపలగూడెం. తెలంగాణ వీణ ప్రతినిధి.**

రక్తదానం ప్రాణదానంతో సమానం కాబట్టి దానిపై ప్రతి ఒక్కరూ చైతన్యం కలిగి ఉండాలని ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి .రాజేశ్వరరావు అన్నారు. ఆయన సతీమణి లక్ష్మీ రాణి 8వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఊటుకూరు సిద్ధార్థ విద్యాలయంలో చేయూత చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా లక్ష్మీరాణి చిత్రపటానికి నియోజకవర్గ,మండల తెదేపా నాయకులు,తెలుగు మహిళలు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు యనమద్ది. పుల్లయ్యచౌదరి ప్రారంభించి రక్తదానం ఆవశ్యకతను వివరించారు. మండలంలోని పలు గ్రామాల నుండి 91 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తం అందజేశారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్యులు మరియు సిబ్బంది రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినం దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమందికి అత్యవసర సమయంలో రక్తం అందజేయడం జరుగుతుందన్నారు. రక్తం దానం చేయడం ద్వారా ఒక జీవితాన్ని బహుమానంగా ఇచ్చినవారవుతామని పేర్కొన్నారు. రక్తాన్ని దానం చేయడంవల్ల అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలుంటాయని వెల్లడించారు. అదేవిధంగా ఫీనిక్స్ ఫౌండేషన్,శంకర్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో 859 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవసరమైన 150 మందికి కళ్ళజోళ్ళు అందజేయనున్నారు. అదేవిధంగా 52 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయనున్నారు. ఉచిత మెడికల్ శిబిరంలో భాగంగా జనరల్ మెడిసిన్,మధుమేహ పరీక్షలు నిర్వహించారు. ఎముకలకు సంబంధించి 40 మందికి,నరాలకు సంబంధించి 70 మందికి వైద్య పరీక్షలు చేసారు .గుండెకు సంబంధించి 120 మందికి పరీక్షలు చేసి అవసరమైన 60 మందికి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. తిరువూరుకు చెందిన హాస్టర్ రమేష్ అమరావతి హాస్పిటల్,విసన్నపేటకు చెందిన చైతన్య ఆర్థో హాస్పిటల్,విజయవాడకు చెందిన విన్స్ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు .ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో



## మెథొడిస్ట్ చర్చ్ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

**- ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ : మాదిరి పృథ్వీరాజ్.**

**పాటన్ చెరు / తెలంగాణ వీణ :**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణం శాంతినగర్‌లోని మెథొడిస్ట్ చర్చ్ నిర్మాణానికి ఎండీఆర్ ఫౌండేషన్ రూ. 1,00,000 విరాళంగా అందించింది. ఎండీఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ ఈ నిధులను చర్చ్ కమిటీకి అందజేశారు.ఈ సందర్భంగా మాదిరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, “సమాజ సేవే మా లక్ష్యం” అన్న సంకల్పంతో ఎం డి ఆర్ ఫౌండేషన్ ద్వారా విద్య, ఆరోగ్యం, మరియు ఆధ్యాత్మిక ప్రదేశాల అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్నామని తెలిపారు. మతసామరస్యాన్ని గౌరవిస్తూ, సమాజానికి సేవ చేయడం మన బాధ్యత అని పేర్కొన్నారు.



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చడం..
జనరల్
సోమవారం 24 ఫిబ్రవరి 2025

# పట్టభద్రుల ఎమ్మెల్సీ గా నరేందర్ రెడ్డిని గెలిపించండి

ప్రజా సంఘాల పట్టభద్రులకు సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి.

స్థానికుడనైన నన్ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన నరేందర్ రెడ్డి.

**కరీంనగర్ తెలంగాణ వీణ**

కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించి శాసనమండలికి పంపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పట్టబద్రులకు పిలుపు నిచ్చారు. ఆదివారం కరీం నగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ వివిధ ప్రజా సంఘాలలో పనిచేస్తున్న పట్టభద్రుల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ పట్టభద్రులను నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నరేందర్ రెడ్డి నిరంతరం కృషి చేయడంతో పాటు నిరుద్యోగ నిర్మూలన కోసం, అన్ని రంగాల ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సాధన కోసం పూర్తిస్థాయిలో అవగాహన ఉండి ప్రభుత్వంతో మాట్లాడే చొరవ ఉన్న నాయకుడు నరేందర్ రెడ్డి అని అన్నారు.సమస్యలపై అవగాహన లేని ఎంతోమంది ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, బిజెపి ఇతర పార్టీల అభ్యర్థులు ఎన్నికలప్పుడు మాత్రమే కనబడుతారని, ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్ని అడ్డదారులైన తొక్కుతారని అలాంటి వారిని ఓడించాలని,సిపిఐ మద్దతు తో కాంగ్రెస్ అభ్యర్థి గా నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించడమే లక్ష్యంగా సిపిఐ శ్రేణులతో పాటు ప్రజాసంఘాల వారంతా పట్టుదలతో పని చేయాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా స్థానికుడనైన నన్ను నమ్మి పట్టబద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా పనిచేస్తానని సమస్యల పరిష్కారించడంలో ముందుంటానని అన్నారు. నాపై ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అవి నిరాదరణ




మైనవని, గత 30 సంవత్సరాలుగా లక్షలాదిమంది విద్యార్థులకు విద్యా బోధనలు అందించడంతోపాటు వారిని ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత తనదని, వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నాపై నమ్మకంతో పట్టభద్రులు ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రుల కోసం నిరుద్యోగుల కోసం మరింత ఉత్సాహంగా పనిచేసే అవకాశం కలుగుతుందని, సిపిఐ,సిపిఎం పార్టీలతో పాటు ఆయా ప్రజాసంఘాలలోని పట్టభద్రులంతా తనను గెలిపించాలని నరేందర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, ఏ.ఐ.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు,కౌన్సిల్ సభ్యులు పంజాల శ్రీనివాస్,అందె చిన్న స్వామి,ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోనగిరి మహేందర్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్,ఉపాధ్యక్షులు,సహాయ కార్యదర్శి కనకం సాగర్, కేశబోయిన రాము,నాయకులు శ్యామ్,వినయ్, స్వప్న, మానస,రజిత,లక్ష్మీ,సుజాత,మాధురి,సురేష్, కిరణ్, అజయ్, సాయి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో యంత్రాల నిర్వహణ భారం మైసయ్య గౌడ్

**తెలంగాణ వీణ వలిగొండ మండలం ఫిబ్రవరి 23**


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంపెట్రోల్ ,డీజిల్ ధరలు పెరగడంతో జెసిబి యంత్రాల నిర్వహణ చాలా కష్టంగా మారిందని జెసిబి యూనియన్ మండల అధ్యక్షుడు బొడిగె మైసయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ చౌరస్తా వరకు జెసిబి యూనియన్ ఆధ్వర్యంలో జెసిబి లతో భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో యంత్రాల నిర్వహణ భారమైందని అన్నారు. జీవనోపాధి కోసం యంత్రాలను నడుపుతున్న మరికొంతమందికి జీవనోపాధి కల్పిస్తున్నామని తెలిపారు . నూతన ధరలకు అనుగుణంగా వినియోగదారులు జెసిబి యంత్రాలయజమానులకు సహకరించాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో జెసిబి యూనియన్ గౌరవ సలహాదారులు ఓర్సు అంజయ్య ,ఉపాధ్యక్షులు రేగు కొమురయ్య ,సెక్రటరీ గంధమల్ల నరేష్, కోశాధికారి కొల్లూరి నరేష్ ,మల్గ బాలరాజు ,మన్యం ప్రకాష్ రెడ్డి, కలుకూరి నరేష్, బుంగ లక్ష్మయ్య, రవ్వ నరేందర్ ,పడిగం లింగస్వామి, వరికుప్పల నరసింహ, రాజు, జట్ట సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**తెలంగాణ వీణ ఫిబ్రవరి 23 రామన్నపేట**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన గోదుమల సోమయ్య కుమార్తె వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట వెల్లంకి మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి, తాటిపాముల శేఖర్ గౌడ్, కనతాల భాస్కర్ రెడ్డి, జెల్లా వెంకటేష్, నకిరేకంటి రవీందర్, ఎడ్ల సురేందర్ రెడ్డి, తాటిపాముల లింగస్వామి,తాటిపాముల కిరణ్,దేవరకొండ ఉపేంద్ర చారి తదితరులు ఉన్నారు.



# బంగారం చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్, రిమాండ్

రెండు లక్షల 30 వేల రూపాయల బంగారం స్వాధీనం

**హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి 23, తెలంగాణ వీణ :**

హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో హుజూర్ నగర్, మఠంపల్లి ల లో తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేసి ఇంటి తాళా లు పగల గొట్టి దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితుల ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. హుజూర్ నగర్ పోలీసుస్టేషన్ లో ఆదివారం సీఐ జి. చరమంద రాజు తెలిపిన వివరాల ప్రకారం నిందితులు హుజూర్ నగర్ పట్టణంలోని దద్దనాల చెరువు కాలనీకి చెందిన షేక్ నాగుల్ మీరా, అలాగే పట్టణంలోని గోవిందపురం వీధికి చెందిన వీసం గోపి, ఖమ్మం జిల్లా చింతకాని మండలానికి చెందిన షేక్ అక్బర్ లు ఒక ముఠాగా ఏర్పడి తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడేవారని ఈ క్రమంలో గత నెల జనవరి 25న హుజూర్ నగర్ పట్టణంలోని దద్దనాల చెరువులోని ఒక ఇంటితోపాటు, మఠంపల్లి మండలం సుల్తాన్ పూర్ తండలో ని మరొక ఇంటి తాళా లు పగలగొట్టి బంగారు పుస్తెల తాళ్లు,చెవి కమ్మలు, ఉంగరాలు ఇతర వస్తువులను దొంగతనం చేయడం జరిగింద న్నారు. ఈ విషయంలో మఠం పల్లి ఎస్సై బాబు ఆధ్వ ర్యంలో విచారణ చేసి నిందితు లను గుర్తించి వారిని అరెస్టు చేయ డంతో పాటు వారి వద్ద నుంచి రెండు లక్షల 30 వేల రూపాయల బంగారం వస్తువులు స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మఠంపల్లి ఎస్సై పి.బాబు, ఏ ఎస్ ఐ బలరాం రెడ్డి కానిస్టేబుల్ కాశి, నాగరాజు, షంబయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# విధులకు హాజరుకాని కేజీబీవీ ఏఎన్ఎం

మూడు రోజులల్లో సమాచారాన్ని ఇవ్వనట్లయితే శాశ్వతంగా విధుల నుండి తొలగింపు

స్పెషల్ ఆఫీసర్ సంతోషి

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ రజిత అనే ఉద్యోగిని ఈ విద్యా సంవత్సరం డిసెంబర్ 2 నుండి ఎటువంటి సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలుపకుండా పాఠశాల విధులకు హాజరు కావడంలేదని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సంతోషి తెలిపారు. విధులకు హాజరు గాని ఏఎన్ఎం సిహెచ్ రజిత కి ఇప్పటివరకు మూడుసార్లు, మెమో,ఇష్యూ జారీ చేసిన సదరు ఉద్యోగిని ఏఎన్ఎం ఎటువంటి సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించలేదని కాబట్టి మూడు రోజులలో పాఠశాలకు ఎటువంటి సమాచారం అందించినట్లయితే పాఠశాల నియమ నిబంధనలను అనుసరించి విధుల నుండి శాశ్వతంగా తొలగించబడుతుందని ఉన్నత అధికారుల ఆదేశం మేరకు పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతున్నట్లు,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సంతోషి తెలిపారు.

విధులకు హాజరుకాని కేజీబీవీ ఏఎన్ఎం

మూడు రోజులల్లో సమాచారాన్ని ఇవ్వనట్లయితే శాశ్వతంగా విధుల నుండి తొలగింపు

స్పెషల్ ఆఫీసర్ సంతోషి

తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ రజిత అనే ఉద్యోగిని ఈ విద్యా సంవత్సరం డిసెంబర్ 2 నుండి ఎటువంటి సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలుపకుండా పాఠశాల విధులకు హాజరు కావడంలేదని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సంతోషి తెలిపారు. విధులకు హాజరు గాని ఏఎన్ఎం సిహెచ్ రజిత కి ఇప్పటివరకు మూడుసార్లు, మెమో,ఇష్యూ జారీ చేసిన సదరు ఉద్యోగిని ఏఎన్ఎం ఎటువంటి సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించలేదని కాబట్టి మూడు రోజులలో పాఠశాలకు ఎటువంటి సమాచారం అందించినట్లయితే పాఠశాల నియమ నిబంధనలను అనుసరించి విధుల నుండి శాశ్వతంగా తొలగించబడుతుందని ఉన్నత అధికారుల ఆదేశం మేరకు పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతున్నట్లు,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సంతోషి తెలిపారు.




# బియ్యం ఆర్థిక సహాయం అందజేత

**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 23**


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన నరసయ్య కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించే 50 కిలోల బియ్యం తో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచి శంకరయ్య మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు దీప, రాజు, కిష్టయ్య, మల్లేష్, రమేష్,సురేష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లి రామరాజ్ యాదవ్ ను కలిసిన బిజెపి నాయకులు

**తెలంగాణ వీణ ఫిబ్రవరి 23 రామన్నపేట**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకులు,నల్గొండ నియోజక వర్గ కంటేస్టేడ్ ఎంఎల్ఏ పిల్లి రామరాజు యాదవ్ ని బీజేపీ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మరియు బీజేపీ రామన్నపేట మండల కార్యదర్శి బాత్క నరేష్ యాదవ్, బైకాని శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ యాదవ్,రేపాక లింగస్వామి , రెపాక జంగయ్య మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.పిల్లి రామరాజ్ యాదవ్ ను కలిసిన బిజెపి నాయకులు



# సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేయాలి


**తెలంగాణ వీణ ఆలేరు ఫిబ్రవరి 23**

ఫిబ్రవరి 25న యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా విస్తృత సాయి సమావేశం జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఇక్బాల్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కేంద్ర కమిటీ సభ్యులు సీతారాములు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మురిగాడి రమేష్ జనగాని మల్లేష్ వడ్డెమాను బాలరాజు యాదగిరి గణేష్ నరేష్ విప్లవ తదితరులు పాల్గొన్నారు.

# స్వంత డబ్బులతో మల్లన్న దేవాలయానికి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుచేసిన ఇచ్చి మాట నిలుపుకున్న కస్తూరి నరేందర్.

**శంషాబాద్. ఫిబ్రవరి 23. తెలంగాణ వీణ .**

శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ శివార్లలో ఉన్న మల్లన్న గుట్టకు ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి దేవాలయానికి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేశారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మనికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ తన సొంత డబ్బులు ఏడు లక్షల రూపాయలు వెచ్చించి విద్యుత్ సరఫరా చేపట్టారు . శాసనసభ ఎన్నికల సమయంలో ఆయన ఇచ్చిన హామీ మేరకు మల్లన్న దేవాలయానికి విద్యుత్తు సరఫరాను ఏర్పాటు చేయడం కోసం ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్ బిగించడంతోపాటు 14 స్తంభాలను ఏర్పాటు చేయించారు. ఆదివారం నిర్వహించిన మల్లన్న జాతర సందర్భంగా నరేందర్ స్వయంగా వీటిని ప్రారంభించారు. ఏడు లక్షల రూపాయల సొంత నిధులతో వీటిని ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించినందుకు ఆలయ కమిటీతో పాటు భక్తులు ఆయనను శాలువా పూలమాలతో సన్మానించారు. . ఈ కార్యక్రమంలో పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్. మాజీ ఉప సర్పంచ్ సురేష్ నాయక్. కోటేశ్వర్ గౌడ్. ప్రభాకర్ యాదవ్. రవి నాయక్. కే లక్ష్మణ్. బిక్షపతి. లింగం. దేవేందర్. మహేష్. అంజి. కుమార్ యాదవ్. మల్లేష్. లక్ష్మణ్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు





# ఆ విషయంలో బాధగానే ఉంది

'తాప్సీ పెద్ద కాపీ మాస్టర్.. తన సోదరి కంగనా రనౌత్‌ని ఇమిటేట్ చేస్తూ నటిస్తుంది.' అని కంగనా సోదరి రంగోలి గతంలో మీడియా ముందు వ్యాఖ్యానించి పెద్ద దుమారం రేపింది. ఆ వ్యాఖ్యలపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్పందించింది తప్సీ. 'ఆమెను అదేవిధంగా అనుకోనివ్వండి. నాకేం ఇబ్బంది లేదు. కంగనా ఎంతో టాలెంట్ కలిగిన నటి. ఆమెను కాపీ కొట్టానంటే సంతోషంగా స్వీకరిస్తా. ఒక వ్యక్తి ఎదుగుదలను, వ్యక్తిత్వాన్ని మాటలే నిర్ణయిస్తాయి.నేనైతే నాలా స్వశక్తితో ఎలాంటి నేపథ్యం లేకుండా ఎదిగిన అమ్మాయిని ఈ విధంగా విమర్శించను. కంగనాను కాపీ కొడుతున్నాను అన్నందుకు బాధలేదు కానీ.. కంగనాకు ఇచ్చినంత పారితోషికం నాకు రావడంలేదు. ఆ విషయంలో మాత్రం కాస్త బాధగా ఉంది.' అంటూ అందంగా నవ్వేసింది తాప్సీ.

# త్రిషతోనే కాదు ఆమె కుమార్తెతోనూ సినిమా స్కూల్‌కు వెళ్తా : కమల్ హాసన్

: సినిమా అనే స్కూల్‌కు హీరోయిన్ త్రిష తోనే కాదని, ఆమె కుమార్తెతో కూడా కలిసి వెళ్తానని ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ అన్నారు. చెన్నైలో తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో కమల్ హాసన్, త్రిష పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'థగ్‌లైఫ్' మూవీలో కమల్‌తో కలిసి నటించిన అనుభవంపై త్రిష స్పందిస్తూ.. 'థగ్‌లైఫ్' చిత్రంలో నటించడం గొప్ప అనుభవంగా భావిస్తున్నా అన్నారు.కమల్ హాసన్ వద్ద అనేక విషయాలు నేర్చుకున్నానని, ఆయనతో కలిసి ఒక పాఠశాలకు వెళ్ళిన అనుభూతిని పొందానని త్రిష చెప్పారు. ఆ స్కూల్‌లో అనేక విషయాలు తెలుసుకున్నాని తెలిపారు. ఈ సందర్భంగా కమల్ స్పందిస్తూ.. 'నిజమే.. నేను త్రిషతో కలిసి స్కూల్‌కు వెళ్ళాను. అక్కడ అనేక విషయాలు నేర్చుకున్నాం. గురుస్థానం అనేది నాకొద్దు. అది దివంగత కే బాలచందర్‌తోనే ఉండిపోనివ్వండి' అన్నారు.తాను ఎల్లవేళలా ఒక విద్యార్థిగానే ఉండేందుకు ఇష్టపడతానని, త్రిషతో కలిసి స్కూలుకు వెళ్ళా నని కమల్ చెప్పారు. ఆ తరువాత ఆమె కుమార్తెతో కూడా పాఠశాలకు వెళతానని అన్నారు. సినిమా అనేది చాలా పెద్దదని, తాను 5వ తరగతి వరకు మాత్రమే నేర్పించగలనని వ్యాఖ్యానించారు. పీహెచ్‌డీ స్థాయికి నేను నేర్పించలేనని, ఆ స్థాయిలో నేను నేర్చుకోలేదని అన్నారు. సినిమా అనేది అనేక విషయాల సమ్మేళనమని పేర్కొన్నారు.



# మే నుంచి స్పిరిట్ షూటింగ్ షురూ?

ప్రభాస్ 'ది రాజాసాబ్', 'ఫౌజీ' సినిమాల షూటింగ్‌లు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది ప్రథమార్ధంలో 'ది రాజాసాబ్'.. ద్వితీయార్ధంలో 'ఫౌజీ' సినిమాల విడుదలు ఉంటాయని తెలుస్తున్నది. పనిలో పనిగా మే నుంచి 'స్పిరిట్' షూటింగ్‌ని మొదలుపెట్టనున్నారట ప్రభాస్. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ మొత్తం పూర్తి చేశారట దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా. డైలాగ్ వెర్షన్ కూడా పూర్తయిందని, బౌండ్ స్క్రిప్ట్ సిద్ధంగా ఉందని యూనిట్ వర్గాల సమాచారం.రెండు నెలల క్రితం ఈ సినిమా నిర్మాతల్లో ఒకరైన భూషణ్‌కుమార్ 'స్పిరిట్' షూటింగ్‌ని జనవరి నుంచి మొదలుపెడతామని ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. కానీ కొన్ని కారణాల వల్ల, ముఖ్యంగా ప్రభాస్ తన ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల అది సాధ్యం కాలేదు. ఇప్పుడు ప్రభాస్ చేస్తున్న రెండు సినిమాలూ దాదాపు పూర్తి కావచ్చాయి.అందుకే మే నెలలో రెగ్యులర్ షూటింగ్‌ని మొదలుపెట్టనున్నారట సందీప్‌రెడ్డి వంగా. తొలి షెడ్యూల్‌లో ప్రభాస్‌పై కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తారట. ఇందులో కథానాయికగా రష్మిక గానీ, మృణాళ్‌ఠాకూర్ గానీ నటిస్తారని సమాచారం. వచ్చే ఏడాది ప్రథమార్ధంలో 'స్పిరిట్' విడుదల ఉంటుందట. బౌండ్ స్క్రిప్ట్ రెడీగా ఉండటంతో సందీప్ లేట్ చేయడని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి.



# మంచు పర్వతాల్లో మిరాయ్ సాహసాలు

సూపర్‌హీరో కాన్సెప్ట్‌తో 'హను-మాన్'ఫేం తేజ సజ్జా నటిస్తున్న సినిమా 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ పానిండియా మూవీని నిర్మిస్తున్నారు. ఇందులో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నారు. ఆగస్ట్ 1న ఎనిమిది భాషల్లో 2డి, 3డి ఫార్మాట్లలో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల చేయనున్నట్టు శనివారం మేకర్స్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. రక్షబంధన్, స్వాతంత్ర్య దినోత్సవం దగ్గరగా వస్తున్న సందర్భంలో 'మిరాయ్' సందడి చేయనున్నదని వారు తెలిపారు.ఈ సందర్భంగా రిలీజ్ డేట్ పోస్టర్‌ని విడుదల చేశారు. మంచు పర్వతాల మధ్య నిలబడి, ఒక కర్రను పట్టుకుని, ఆవేశంగా చూస్తున్న తేజా సజ్జాను ఈ పోస్టర్‌లో చూడొచ్చు. మంచు మనోజ్ ఇందులో విలన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: గౌరహరి, మాటలు: మణిబాబు, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, స్క్రీన్‌ప్లే, ఛాయాగ్రహణం, దర్శకత్వం: కార్తీక్ ఘట్టమనేని.





# సందీప్ కిషన్ 'మజాకా' ట్రైలర్

నటుడు సందీప్ కిషన్, రీతు వర్మ జంటగా నటిస్తున్న తాజా చిత్రం మజాకా. ఈ సినిమాకు మాస్ మహారాజ రవితేజతో ధమాకా వంటి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు త్రినాధరావు తెరకెక్కిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఫిబ్రవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. లవ్ %ఽ% కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. ఈ చిత్రంలో రావు రమేశ్, 'మన్మథుడు' ఫేమ్ అన్షు కీలక పాత్రలను పోషిస్తున్నారు.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written